




## బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చెయ్యి

- విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- విద్యారంగానికి మేనిఫెస్టో లో
15శాతం బడ్జెట్ లో 10శాతం కూడా కేటాయించని వైనం
- విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు నో పరిష్కారం
- కాంగ్రెస్ చెప్పేది ఒకటి చేసేది మరొకటి
- ఇచ్చిన హామీలను కూడా అమలు చేయని
అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్
- రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు నిరసన చేపట్టే
నిరసనలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయాలని పిలుపు
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్

3 లో..






# రాష్ట్ర బడ్జెట్‌పై మిశ్రమ స్పందన

మెదక్ మార్చి 20:
శాసనసభలో డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మెదక్ జిల్లాకు ప్రత్యేకంగా నిధులు ఏమీ కేటాయించనప్పటికీ, రాష్ట్రంలో జిల్లా వాటాగా పలు రకాలుగా నిధులు పొందనుంది. ఈ బడ్జెట్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయగా, ఇందులో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులు పెంచారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి అనుగుణంగా ఆరు గ్యారెంటీలు సంక్షేమ పథకాల కొనసాగింపు వంటివి మెదక్ జిల్లా ప్రజలకు మేలు చేకూర్చనున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగాన్ని చదివి వినిపించారు. ఈ నేపథ్యంలో జిల్లాకు చేకూరే లబ్ధి గతంతో పోలిస్తే సాగు, సంక్షేమంలో స్వల్పంగా మెరుగు కనిపిస్తోంది. కాగా బడ్జెట్ కేటాయింపులపై జిల్లాలో మిశ్రమ స్పందన వచ్చింది. పలురంగాల ప్రజలను ఆకర్షించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని అధికార పార్టీ నేతలు అంటుండగా...అంకెల గారెడీగా ఉందని ప్రతిపక్ష నేతలు కొట్టిపారేస్తున్నారు.

# విద్యార్థులకు మెనూను తప్పక అమలు చేయాలి

- జిల్లా అదనపు  కలెక్టర్ నగేష్

టేక్మాల్ (ప్రజాజ్యోతి) మార్చ్ 20:విద్యార్థులకు మెనూ ను తప్పక అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు.శుక్రవారం టేక్మాల్ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఆగ్రో సేవకేంద్రాన్ని,గ్యాస్ గోదామును పరిశీలించారు. కేజీవీబీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కేజీవీబీ పాఠశాలలో స్టోర్ రూమును,కిచెన్, మధ్యాహ్న..

మిగతా 2లో...






## పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతి లేదు

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

ప్రజాజ్యోతిసంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: మార్చి 20:జిల్లాలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య స్పష్టం చేశారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం

మిగతా 2లో...

# డిసిసి ప్రధాన కార్యదర్శిగా డా. అప్సర్ నియామకం

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 20:**
మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి సాదిస్తూ మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. తూప్రాన్‌కు చెందిన సామాజిక సేవలో ముందుండే నాయకుడు, వైద్యుడిగా గుర్తింపు పొందిన లయన్ డాక్టర్ అప్సర్‌ను జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు అధికారిక ప్రకటన జారీ చేశారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ కొత్త నాయకత్వాన్ని ముందుకు తీసుకువస్తున్నట్లు ఈ నియామకం స్పష్టం చేస్తోంది. సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషిస్తున్న నేతలకు ప్రాధాన్యం ఇవ్వడం, ముఖ్యంగా మైనార్టీ వర్గాలకు అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. అప్సర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచడమే తన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించడమే కాకుండా యువత, మైనార్టీలను ఆకర్షించే దిశగా కృషి చేస్తానని స్పష్టం



చేశారు. అలాగే తనకు మద్దతుగా నిలిచిన సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, చిట్కుల్ మైపాల్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం మెదక్ కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, జిల్లాలో రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ముస్లింల సోదర. సోదరీమణులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రంజాన్ తోఫా కిట్లు పంపిణీ

**. కోడి గంగారాం. సర్పంచ్**

**కల్హే ర్. 20.మార్చి. ప్రజా జ్యోతిః**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రం మండల కేంద్రమైన కల్హేర్లో పేద ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన రంజాన్ కిట్లను స్థానిక సర్పంచ్ కోడి గంగారాం, ఉప సర్పంచ్ పెరుమాండ్ల మహేష్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ముస్లింల కోసం ప్రభుత్వం నాణ్యమైన దుస్తులతో కూడిన కిట్లను అందజేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు. కార్యకర్తలు.గ్రామస్థులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



# హామీల అమలుపై కలెక్టరేట్ ముందు బీజేపీ నిరసన

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**
ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బద్దం మైపాల్ రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి రవీందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే, ఆదిలి రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు, శంషాబాద్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్రావ్, రాజశేఖర్ రెడ్డి, దోమల విజయ్



కుమార్, మందుల నాగరాజ్, రాజు రంజిత్ రెడ్డి, యాదగిరి, ఎల్లన్న, శ్రీకాంత్, శివంగుల నాగరాజ్ శ్రీనివాస్ రెడ్డి, రాజు రాథోడ్ ప్రవీణ్, హర్షవర్ధన్ రెడ్డి, కృష్ణమూర్తి, గిరిధర్ ఆదిత్య, పవన్ పెంటా గౌడ్ మీనా గౌడ్, తేజశ్రీ, ప్రసాద్, నరేష్ గౌడ్, జగన్ రెడ్డి, రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ. డిసిసి ప్రధాన కార్యదర్శి పి చంద్ర శేఖర్ రెడ్డి

**కల్హే ర్. 20.మార్చి. ప్రజా జ్యోతిః**
సంగారెడ్డి జిల్లా లోని మండలానికి చెందిన చె పలువురు లబ్ధిదారులకు డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్ల చంద్రశేఖర్ రెడ్డి గురువారం కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఆడపిల్లల వివాహం జరిగిన వెంటనే ప్రభుత్వం పెళ్లి ఖర్చుల కోసం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బలహీన బడుగు పేద ప్రజలకు అభ్యున్నతి కొరకే పాట పడుతుందని ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సౌకర్యాలు అందిపించుకోవాలని తెలిపారు రాష్ట్రంలో అమలవుతున్న ఆరోగ్యసరిని ప్రతి ఒక్క ఆరోగ్యశ్రీ అర్హత ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కోడి గంగారం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ఇలాంటి పథకాలను ప్రజలు చదివి నియోగం చేసుకోవాలని తెలిపారు.



ఉపసర్పంచ్ మహేష్, నాయకులు జనార్దన్ గౌడ్, నాగరాజ్, రాజేశ్వర్ గౌడ్, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ను తప్పక అమలు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**






**టేక్మాల్ (ప్రజాజ్యోతి) మార్చ్ 20:** విద్యార్థులకు మెనూ ను తప్పక అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. శుక్రవారం టేక్మాల్ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఆగ్రో సేవకేంద్రాన్ని ,గ్యాస్ గోదామును పరిశీలించారు. కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీ పాఠశాలలో స్టోర్ రూమును,కిచెన్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. కేజీబీవీ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెనూ తప్పక అమలు చేయాలన్నారు. విద్యార్థులకునాణ్యమైన భోజనం,అందించాలని తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.ఆగ్రో సేవకేంద్రం లో పలు రికార్డులు, స్టాక్ వివరాలు పరిశీలించారు. రైతులకు అన్ని మందులు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, యూరియాను త్వరిత గతిన అందించాలన్నారు. గ్యాస్ వినియోగదారులు గ్యాస్ సమస్యపై చింతించాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా లో సరిపడ గ్యాస్ సిలిండర్లు ఉన్నాయన్నారు. గ్యాస్ సమస్యను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో తులసి రామ్, ఆర్ ఐ సాయి శ్రీకాంత్, ఏవో రాంప్రసాద్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతి లేదు

**-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**ప్రజాజ్యోతిసంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** మార్చి 20:జిల్లాలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య స్పష్టం చేశారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, ఎంఈఓలు, డిపార్ట్మెంటల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె దిశానిర్దేశం చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని, కేంద్రంలో ఉన్న సిబ్బంది సహా ఎవరి వద్దా మొబైల్ ఫోన్లు ఉండకూడదని స్పష్టం చేశారు.పరీక్ష ప్రారంభానికి ముందు ప్రతి హాలును క్షుణ్ణంగా పరిశీలించి చూడాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి సంఘటనలు జరిగినా సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్, ఎంఈఓలదే బాధ్యత అని స్పష్టం చేశారు. సబ్జెక్ట్ టీచర్లను క్లరికల్ సిబ్బందిగా ఉపయోగించిన్నట్లయితే వారిని వెంటనే రిలీవ్ చేసి ఎస్జీటీ కేడర్ ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను క్లోజ్డ్ వాహనాలలో సురక్షితంగా తరలించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓలు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు పాల్గొన్నారు.



# బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చెయ్యి

**-విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు**

**-విద్యారంగానికి మేనిఫెస్టో లో 15శాతం బడ్జెట్ లో 10శాతం కూడా కేటాయించని వైనం**

**-విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు నో పరిష్కారం-కాంగ్రెస్ చెప్పేది ఒకటి చేసేది మరొకటి**

**-ఇచ్చిన హామీలను కూడా అమలు చేయని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్**

**-రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు నిరసన చేపట్టే నిరసనలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయాలని పిలుపు**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్**




**అందోలు మార్చి20, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్లో బడ్జెట్లో విద్యారంగానికి మొండి చెయ్యి చూపిందని, విద్యారంగంపై చేసిన ప్రకటనలు వాస్తవ పరిస్థితులకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) రాష్ట్ర కమిటీ తీవ్రంగా విమర్శించింది. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల అంశంపై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రి ప్రసంగంలో భారీ హామీలు, గొప్ప పదజాలం వినిపించినా, క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపలేదని ఎద్దేవా చేశారు. 'బట్టి' బడ్జెట్ ప్రసంగంలో "నాణ్యమైన విద్య", "అంతర్జాతీయ ప్రమాణాలు", "డిజిటల్ అభివృద్ధి" వంటి మాటలు పదే పదే వినిపించినా.. అవి కేవలం అంకెల గారడీ మాత్రమేనని ఎస్.ఎఫ్.ఐ అభిప్రాయపడుతుందని అన్నారు. వాస్తవానికి మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ.3,24,234 కోట్లలో విద్యారంగానికి కేటాయించిన వాటా 26,674 కోట్లు. ఇది కేవలం 8.22 శాతం మాత్రమే. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో మొదటి బడ్జెట్లో విద్యా రంగానికి 15 శాతం కేటాయింపు చేస్తామని ఇచ్చిన హామీని ఈ బడ్జెట్లో కూడా పూర్తిగా విస్మరించింది. పూర్తి బడ్జెట్ లో కనీసం 10 శాతానికి కూడా చేరుకోకపోవడం ప్రభుత్వం మాటలకూ, చేతలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని బహిర్గతం చేస్తోందని అన్నారు. ప్రభుత్వం యూనివర్సిటీల అభివృద్ధిపై గొప్పలు చెప్పుకుంటున్నా ఉస్మానియా, కాకతీయ వంటి విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతుల కొరత తీవ్ర స్థాయిలో ఉందని గుర్తించాలన్నారు. గత బడ్జెట్లో ప్రకటించిన నిధులు కూడా విడుదల కాలేదని, నేడు మళ్లీ అదే యూనివర్సిటీలను "అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం" అనడం విద్యార్థులను మోసం చేయడమేనని ఎస్.ఎఫ్.ఐ భావిస్తోందన్నారు. గతంలో 'కోఠి మహిళా యూనివర్శిటీ'కి నిధులు కేటాయింపులు చేసినా ఖర్చు చేయలేదు. మళ్ళీ 400 కోట్లు ఈ బడ్జెట్లో కేటాయింపు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇచ్చిన 1000 కోట్లు తప్ప కొత్త కేటాయింపు లేదని, మిగతా యూనివర్శిటీలు కూడా మెరుగైన వసతి, నూతన భవనాలు, లైబ్రరీ, అభివృద్ధి కోసం నిధులు కేటాయింపు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్యపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని విమర్శించారు. విద్యాకమిషన్ సిఫార్సు తగినట్లు బడ్జెట్ కేటాయింపులు లేవనిబడ్జెట్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలపై ప్రభుత్వం 4,343కోట్లు కేటాయింపు చేస్తామని చెప్పారు. కానీ గత బకాయిలు భారీగా పేరుకుపోయిన వాటి గురించి ప్రస్తావన చేయకపోవడం, వాటి చెల్లింపుపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని దుయ్యబట్టారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, స్కిల్ డెవలప్మెంట్ పేరుతో బాధ్యతనుండి తప్పించుకోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 30శాతం నిధుల కేటాయింపులు చేయాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల తక్షణ చెల్లింపులు చేయాలి.ప్రభుత్వ యూనివర్సిటీలకు తక్షణ నిధుల విడుదల చేసి, ఖాళీగా ఉన్న టీచర్, మరియు అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యకు అన్యాయంపై రేపు శనివారం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# మంజీరాలో చేపలు మృతిపై విచారణ జరిపించాలి

**-కాలుష్య పరిశ్రమ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

**-మత్స్యకారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి-సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** మంజీర నదిలో చేపలు మృతిపై విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. శుక్రవారం హత్నూర మండలం పల్పనూరు గ్రామంలో మంజీరా కాలుష్యం జలాలు, చనిపోయిన చేపలను పరిశీలన చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మత్స్యకారులతో మాట్లాడుతూ... మీరు ధైర్యంగా ఉండాలని అన్నారు. కాలుష్యంకు కారణమైన కంపెనీ యాజమాన్యాలపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం కాలుష్యం బారిన పడి పెద్ద ఎత్తున మంజీరా కలుషితమవుతుందని విమర్శించారు చేపలు జీవరాసులు చనిపోతున్నాయి, పశువులకు వ్యవసాయానికి నీళ్లు కలుషితం అయిపోతున్నాయని అన్నారు. పాల్పనూరు, వెండికోల్, అంగడిపేట, లింగంపల్లి గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార్ని అన్నారు. కాలుష్యంపై చర్యలు తీసుకోవాల్సిన ఈసీబీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. తక్షణమే వైసీపీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని వారిని ఆదుకోవాలని అన్నారు. మంజీరా పరిరక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు విద్యాసాగర్ నాయకులు పి.అశోక్, మత్స్యకారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

**-రంజాన్ తోఫా అందజేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు**

**అందోలు, మార్చి20, (ప్రజాజ్యోతి):** మైనారిటీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని సంబంధం ఉందని రంజాన్ తోఫా అందజేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉద్ఘాటించారు.




అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో ముస్లీం మైనారిటీలకు రంజాన్ పండుగ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరి వెంకట్ రెడ్డి, ప్రవీణ్ ముదిరాజ్ లు మాట్లాడుతూ.. మైనారిటీ ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని సంబంధం ఉందని, మైనారిటీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఆర్థికంగా వెనకబడిన ముస్లిం మైనారిటీలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. హజ్ యాత్రకు ఆర్థిక సాయంతో పాటు, విదేశాల్లో ఉన్నత విద్య, మైనారిటీ స్కాలర్షిప్స్, రెసిడెన్షియల్ పాఠశాలలు, షాదీ ముబారక్, రంజాన్ తోఫా వంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థిక భరోసాను కల్పించే ఇందిరమ్మ ఇండ్లు, సబ్సిడీ పథకాలు వంటి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ముస్లిం మైనారిటీలను రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ పెంటయ్య, నాయకులు మొర బోయిన క్రిష్ణ, బాలయ్య, రమేష్ గౌడ్, జాను, యువ నాయకులు ఈశ్వర్, బాల్ రాజ్, మణికంఠ, యాదయ్య, మైనారిటీ నాయకులు అబేద్ మియా, యాదుల్ పాషా, ముర్యాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

**-రాంసాన్ పల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సందర్భంగా సర్పంచ్ హనుమంతు**

**అందోలు, మార్చి20, (ప్రజాజ్యోతి):** అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని రాంసాన్ పల్లి సర్పంచ్ హనుమంతు పేర్కొన్నారు. అందోలు మండలం రంసాన్ పల్లి గ్రామంలో శుక్రవారం సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హనుమంతు మాట్లాడుతూ.. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవతో సుమారు కోటి రూపాయల వ్యయంతో గ్రామంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అన్నారు. అందులో భాగంగానే ఈరోజు పది లక్షలతో వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. మరో 5 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం పనులు త్వరలో చేపడతాం అన్నారు. మహిళా సమాఖ్య సమావేశ భవనం, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, రాంసాన్ పల్లి కొత్త పల్లి గ్రామాలను కలిపే మార్గంలో కల్వెట్ నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పృథ్వి సాగర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ ముదిరాజ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సార కిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిరెడ్డి, కిష్టారెడ్డి, గజెందర్ రెడ్డి, శివారెడ్డి, గోపాల్, అఖిల్, భరత్, క్రిష్ణ అంజాగౌడ్, జోగయ్య, రాములు, శివ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## అల్లవీదా జుమ్మా ప్రార్థన .రంజాన్ వెలుగులో ప్రపంచంకి

# శాంతిని ప్రసాదించు ఓ అల్లా ఆకాంక్ష

**పంచవ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండగలలో రంజాన్ (ఈద్-ఉల్-ఫిత్ర్) . ఒకటి..**

**భారతదేశ ప్రతి పౌరునికి ముస్లిం సోదరుల తరపున రంజాన్ శుభాకాంక్షలు**





**కల్వర్. 20..మార్చి ప్రజాజ్యోతి**
చెడుపై మంచి గెలవాలని. ప్రపంచం సుఖశాంతులతో ఉండాలని తమ ఇరుగుపొరుగువారు సమానమని ప్రపంచంలోని మానవులంతా ఒక్కటేనని రంగులు రూపాలు వర్ణాలు ఖండాలు ప్రదేశాలు వాతావరణాలు వేరు వేరు అయినా మానవ జన్మ ఒకటేనని ప్రతి ఒక్కరికి జననం మరణం ఉంటుందని దానికి తోడు సుఖమునష్టం సంతోషం దానికి తోడు బందు బాంధవ్యాలు. నేను నా వారు అందరు సమానం అని నినాదంతో ప్రపంచాన్ని శాంతి సందేశం ఇచ్చిన గొప్ప శాంతి దూత మహమ్మద్ ప్రవక్త అని మహమ్మద్ ప్రవక్త చూయించిన సన్మానగంలో ప్రతి ఒక్క ముస్లిం సహోదరుడు తమవంతుగా ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ సన్మార్గంలో నడవాలని కలిపిన మహా వ్యక్తిని గుర్తు చేసుకుని నడుచుకోవలెను.. ఒకటి. నెల రోజుల ఉపవాసం తర్వాత వచ్చే ఈ పండగ మనసు శుద్ధికి, పరస్పర ప్రేమకు, మానవత్వానికి ప్రతీకగా భావిస్తారు. ఒక మతపరమైన పండగగానే కాకుండా కుటుంబ బంధాలను, సమాజంలో స్నేహభావాన్ని పెంపొందించే ఒక గొప్ప పర్వదినంగా రంజాన్ నిలుస్తుంది. ఈ పండగను సంబరంగా జరుపుకునే ఇరాన్‌లో ఈ సంవత్సరం యుద్ధం నెలకొంది. చాలామంది పసిపిల్లలు, మహిళలు ప్రాణాలు కోల్పోయారు. పశ్చిమాసియా అంతటా ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రంజాన్ అంటే శాంతికి ప్రతీక. రంజాన్ పండగ గురించి, దాని వెనుక దాగి ఉన్న జీవన విధానం గురించి తెలుసుకుందాం.

వివిధ మతాలు, సంస్కృతులు, సంప్రదాయాలు కలసి జీవించే దేశం మనది. ఇక్కడ ప్రతి పండగకు ఒక ప్రత్యేకమైన అర్థం ఉంటుంది. అలాంటి పండగలలో ముస్లిములకు అత్యంత పవిత్రమైన పండగ రంజాన్ (ఈద్-ఉల్-ఫిత్ర్). ఇస్లాం మతానికి చెందిన అత్యంత పవిత్రమైన మాసం. అయినా ఇతరుల పట్ల మానవత్వం, పరస్పర గౌరవం, సహానుభూతి, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే పండగ. ఇస్లాం పంచాంగం పూర్తిగా చంద్రుని ఆధారంగా నడుస్తుంది కాబట్టి, ప్రతి సంవత్సరం రంజాన్ నెల కొన్ని రోజుల ముందుగా వస్తూ ఉంటుంది. దీని ప్రకారం తొమ్మిదవ నెలలో పండగ వస్తుంది.

**సమాజానికి సందేశం**

రంజాన్ నెలలో ముస్లిములు సూర్యోదయం సూర్యాస్తమయం వరకూ ఉపవాసం ఉంటారు. దీన్ని రోజా అంటారు. ఉపవాసం కేవలం ఆహారాన్ని మానేయడం మాత్రమే కాదు. మనసును, మాటలను, ప్రవర్తనను కూడా నియంత్రించుకోవడం ప్రధాన లక్ష్యం. దానధర్మాలు చేయడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, ప్రార్థనలు చేయడం ఈ మాసంలో ముఖ్యమైన ఆచారాలు.

ఇతరుల పట్ల దయతో ఉండటం, సహనం వహించడం, కష్టసుఖాలను పంచుకోవడం, పరస్పరం ఇతరులను గౌరవించుకోవాలని మతం, భాష, ప్రాంతం వంటి భేదాలను పక్కన పెట్టి మనుషుల మధ్య ప్రేమను పెంచుకోవాలని రంజాన్ పండగ చెబుతుంది. ఇది కేవలం ముస్లిముల వేడుక మాత్రమే కాదు. అది కుటుంబ బంధాలనూ బలపరుస్తుంది. సమాజంలో స్నేహభావాన్ని పెంపొందిస్తుంది. పరస్పర గౌరవం, మానవత్వం, మతసామరస్యం అనే విలువలను గుర్తు చేసే పండగగా రంజాన్ ఎప్పటికీ నిలిచిపోతుంది.

రంజాన్ నెల ప్రారంభమైన వెంటనే ముస్లిల జీవితంలో ఒక ప్రత్యేకమైన నియమాలు ప్రారంభమవుతాయి. తెల్లవారుజామున చేసే సహూర్ (సహరీ) భోజనంతో రోజు ప్రారంభమవుతుంది. ఆ రోజు సూర్యాస్తమయం వరకూ ఉపవాసం ఉంటారు. సాయంత్రం సమయంలో ఇఫ్తార్‌తో ఉపవాసం విరమిస్తారు. ఆ సమయంలో ఖర్జూరం, నీరు, పండ్లు, వంటకాలు తీసుకుంటూ కుటుంబ సభ్యులు, పొరుగువారితో కలిసి ఆనందాన్ని పంచుకుంటారు. చాలా చోట్ల మసీదుల వద్ద సామూహిక ఇఫ్తార్ విందులు కూడా జరుగుతాయి. ఆ సమయంలో మతం, వర్గం అనే తేడాలు లేకుండా అందరూ కలిసి కూర్చోవడం ఐక్యమత్యానికి ప్రతీకగా నిలుస్తుంది.

**దాన గుణం పెంపొందేలా ..**

రంజాన్ పండగలో అత్యంత ముఖ్యమైన ఆచారం జకాత్. అంటే దానం చేయడం. తమ సంపాదనలో ఒక భాగాన్ని పేదలకు, అవసరంలో ఉన్నవారికి ఇవ్వడం ముస్లింల ధర్మంగా భావిస్తారు. ఈ దానం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుందని నమ్ముతారు. పేద కుటుంబాలు కూడా పండగ ఆనందాన్ని అనుభవించాలి అనే భావనతో దుస్తులు, ఆహారం, డబ్బు వంటి సహాయాలు చేస్తారు. గర్భిణీలను ప్రత్యేకంగా ఆహ్వానిస్తారు. వారి కడుపులో ఉన్న బిడ్డను కూడా లెక్క వేసి, నగదు రూపంలో దానం చేస్తారు. ఈ సంప్రదాయం సమాజంలో పరస్పర సహకారం పెంపొందిస్తుంది.

**ఆలింగనంతో..**

రంజాన్ చివరి రోజులు దగ్గరపడుతున్న కొద్దీ ప్రతి ముస్లిం కుటుంబంలో ఆనందం వెల్లివిరుస్తుంది. ఇంటిని శుభ్రపరచడం, కొత్త బట్టలు కొనడం, పండగ వంటకాలు సిద్ధం చేయడం మొదలవుతుంది. ఈద్ రోజు ఉదయం ప్రత్యేక ప్రార్థనలతో ప్రారంభమవుతుంది. ప్రార్థనల అనంతరం కుటుంబ సభ్యులు పరస్పరం ఆలింగనం చేసుకుంటూ 'ఈద్ ముబారక్' అని శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. ఈ ఆలింగనంతో ఎదుటివారికి మనం ఒకరికొకరం స్నేహంగా మెలుగుదాం అనే భావన కలుగుతుంది. ఎదుటివారికి ధైర్యాన్ని కలిగిస్తుంది. ఇది మానసికంగా ఆనందం కలిగిస్తుంది. కుటుంబంలో పెద్దలచేత చిన్నపిల్లలకు ఆశీర్వాదం ఇప్పిస్తారు. పెద్దలు-పిల్లలకు బహుమతులు లేదా డబ్బు ఇవ్వడం సంప్రదాయం. ఇలా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఒకరినొకరు కలుసుకోవడం ద్వారా బంధాలు మరింత బలపడతాయి.

**మహిళల పాత్ర**

సంస్కృతికి నిలువెత్తు ప్రతిబింబంగా రంజాన్ పండగలో మహిళల పాత్ర ఎంతో విశిష్టమైనది. ఇంటి శుభ్రత నుంచి పండగ వంటకాల తయారీ వరకూ ప్రతి పనిలో వారు కీలకంగా వ్యవహరిస్తారు. కుటుంబ సభ్యులందరినీ కలుపుకొని పండగను ఆనందంగా జరిపే బాధ్యత ఎక్కువగా మహిళలదే. మహిళలు ప్రత్యేకంగా తయారు చేసే షీర్ ఖుర్మా, సెవయ్యాన్, బిర్యానీ ఇతర సంప్రదాయ వంటకాలు పండగకు ప్రత్యేక రుచిని అందిస్తాయి. పిల్లలకు సంప్రదాయాలు, విలువలు నేర్పడంలో కూడా వారు ముఖ్య పాత్ర పోషిస్తారు.

**నెలవంకతో..**

రంజాన్ ప్రారంభం, ముగింపు రెండూ నెలవంక (చంద్ర దర్శనం) ఆధారంగానే నిర్ణయిస్తారు. శాబాన్ నెల ముగిసిన తర్వాత ఆకాశంలో కొత్త నెలవంక కనిపించినప్పుడు రంజాన్ ప్రారంభమవుతుంది. రంజాన్ చివరలో మరోసారి కొత్త నెలవంక కనిపించిన రోజు ఈద్-ఉల్-ఫితర్ పండగ జరుపుకుంటారు. అందువల్లే మసీదులపైనా, శుభాకాంక్ష కార్డుల్లో, పండుగ అలంకరణల్లో- నెలవంక, నక్షత్రం గుర్తులు ఎక్కువగా కనిపిస్తాయి.

**మతసామరస్యం**

దేశంలో రంజాన్ పండగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. అనేక ప్రాంతాల్లో హిందూ కుటుంబాలు తమ ముస్లిం స్నేహితులకు పండగ శుభాకాంక్షలు తెలియజేస్తారు. ఇఫ్తార్ విందులకు హాజరవుతారు. ముస్లిం కుటుంబాలు కూడా తమ వంటకాలను పొరుగువారితో పంచుకుంటారు. గ్రామాల్లో, పట్టణాల్లో హిందూ-ముస్లిం స్నేహం మరింత బలపడే సందర్భం ఈ పండగ. మతాలు వేరైనా మనుషులు ఒక్కటే అన్న సందేశాన్ని రంజాన్ అందిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వంగా జీవించే భారతీయ సంస్కృతిలో ఈ పండగ ఒక అందమైన బంధాన్ని నిర్మిస్తుంది. మనందరం సమాజంలో కలిసిమెలిసి జీవిస్తున్నామనే భావనను బలపరుస్తుంది.

**ప్రపంచానికి సందేశం**

రంజాన్ మనిషికి మూడు ముఖ్యమైన విలువలను గుర్తు చేస్తుంది. శాంతి, దయ, పంచుకోవడం. మనిషి తన కోరికలను నియంత్రించుకోవడం నేర్చుకుంటాడు. పేదవారి కష్టాలను అర్థం చేసుకుంటాడు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలని ఈ పండగ సూచిస్తుంది. కానీ ఈ పర్వదిన సమయానికే పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడం ప్రపంచ దేశాల ప్రజల హృదయాలను కలిచివేస్తోంది. అమెరికా సామ్రాజ్యవాదం, ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించింది. దాంతో ప్రార్థనలతో నిండాల్సిన మసీదుల మధ్య భయం, అనిశ్చితి నీడలు అలముకున్నాయి. అక్కడి ప్రజలు కూడా పండగను ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకునే పరిస్థితి లేదు. అందుకే ప్రపంచ దేశాలన్నీ కలిసి శాంతి కోసం ప్రయత్నాలు జరపాలి. యుద్ధం కంటే శాంతి, మానవత్వమే గెలవాలని ప్రపంచంలోని మానవాళి సుఖశాంతులతో నిరాజిల్లాలని సర్వ మానవులకు ఆది దేవుడైన అల్లా కృపతో అందరూ చల్లగా చూడాలని ఆ అల్లాకు కోరుచున్నారు .



# డిసిసి ప్రధాన కార్యదర్శిగా డా. అఫ్సర్ నియామకం

తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 20:మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి సారిస్తూ మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. తూప్రాన్‌కు చెందిన సామాజిక సేవలో ముందుండే నాయకుడు, వైద్యుడిగా గుర్తింపు పొందిన లయన్ డాక్టర్ అఫ్సర్‌ను జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించింది.ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు అధికారిక ప్రకటన జారీ చేశారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ కొత్త నాయకత్వాన్ని ముందుకు తీసుకువస్తున్నట్లు ఈ నియామకం స్పష్టం చేస్తోంది.సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషిస్తున్న నేతలకు ప్రాధాన్యం ఇవ్వడం, ముఖ్యంగా మైనార్టీ వర్గాలకు అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. అఫ్సర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచడమే తన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించడమే కాకుండా యువత, మైనార్టీలను ఆకర్షించే దిశగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.అలాగే తనకు మద్దతుగా నిలిచిన సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, చిట్కుల్ మైపాల్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ నియామకం మెదక్ కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, జిల్లాలో రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# అచ్చంపేటలో 'క్రోధినామ' పంచాంగ శ్రవణం

## - గ్రామస్తులకు శుభాశీస్సులు అందించిన పురోహితులు


నర్సాపూర్ (ప్రజాజ్యోతి): వసంత కాలపు ఆగమనాన్ని చాటుతూ వచ్చిన 'శ్రీ క్రోధినామ సంవత్సర' ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం భక్తుల కోలాహలం మధ్య ఆధ్యాత్మికంగా సాగింది. గ్రామానికి చెందిన ప్రముఖ పురోహితులు కమ్మరి షణ్ముఖ చారి పంచాంగాన్ని పఠించి, కొత్త ఏడాదిలో రాశి ఫలాలను వివరించారు. వర్షపాతం, పంటల దిగుబడితో పాటు సామాన్యుడి ఆదాయ వ్యయాల గురించి ఆయన వివరించగా గ్రామస్తులు ఎంతో ఆసక్తిగా విన్నారు. పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన

## -ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ముస్లిం సోదరులు, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక సాధనతో కూడిన రంజాన్ పర్వదినం సమాజంలో శాంతి, సౌహార్దం, సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం మనలో సేవాభావాన్ని, పరస్పర సహకారాన్ని పెంపొందించే పవిత్రమైన కాలమని ఆయన అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ప్రేమతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రంజాన్ పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యాన్ని నింపాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, సంగారెడ్డి ప్రజలందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు.



# జీతాలు లేక ఇబ్బందులు - రోడ్డెక్కిన ఆశా వర్కర్లు

## -జీతాలు, హామీలపై ప్రభుత్వంపై ఫైర్



తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 20: ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం తూప్రాన్ పట్టణంలో శుక్రవారం భారీ ర్యాలీ, ధర్నా చేపట్టారు. తూప్రాన్ మరియు మనోహరాబాద్ మండలాలకు చెందిన ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆందోళనను వ్యక్తం చేశారు.తూప్రాన్ బస్టాండ్ నుంచి మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమకు కనీస వేతనం కూడా అందడం లేదని, గత రెండు నెలలుగా జీతాలు నిలిచిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని, ఉద్యోగ భద్రతతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏఎంసీ, టీబీ టార్గెట్ల పేరుతో విధిస్తున్న ఒత్తిడిని తొలగించాలని కోరారు.ప్రభుత్వం హామీలు ఇస్తూనే అమలు చేయడంలో విఫలమవుతోందని విమర్శించారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన 12,000 రూపాయల వేతన పెంపు హామీ ఇప్పటికీ అమలు కాలేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో శారద, భూలక్ష్మి, స్వప్న, జయలక్ష్మి, వరలక్ష్మి, కవిత తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం నా లక్ష్యం

## -డిసిసి కార్యదర్శి బుడ్డ భాగ్యరాజ్



తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 20: మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత మార్పులకు దారితీసే మరో ముఖ్య నిర్ణయం తీసుకున్నారు. పార్టీ నాయకత్వం. పార్టీ బలోపేతం దిశగా లయన్ బుడ్డ భాగ్యరాజ్‌ను జిల్లా కాంగ్రెస్ కమిటీ (ఐఐఐఐ) కార్యదర్శిగా నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకం జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. నూతన బాధ్యతలు స్వీకరించిన భాగ్యరాజ్ స్పందిస్తూ, తనపై విశ్వాసం ఉంచి అవకాశం కల్పించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, సీనియర్ నేతలు మైనంపల్లి హనుమంతరావు,చెరుకు శ్రీనివాస్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని, కార్యకర్తలతో కలిసి పనిచేస్తూ మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం నా లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు.ఈ నియామకంతో మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు వస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో జిల్లా రాజకీయాల్లో ఈ నియామకం ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మార్డి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ



కల్హే ర్. 20..మార్చి.( ప్రజా జ్యోతి ): సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ మండలం లోని మార్డి గ్రామంలో నూతన సంవత్సర పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మన మార్డి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 16వ సంవత్సరం షడ్రుచులతో పచ్చడి పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందిది.అందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది పచ్చడి వితరణ చేయడం జరిగింది వృద్ధులు పిల్లలు అందరు కలిసికట్టుగా ఆనంద ఉత్సవాల మధ్య వచ్చారని కలిసేటట్టుగా సేవించడం ఒకరికి ఒకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్నారు సుఖసంతోషాలతో ఉండాలని స్థానిక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక ప్రార్థన పూజలు నిర్వహించారు తేజ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. కృషపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ శశికళ ఆధ్వర్యంలో ఉగాది సందర్భముగా అంతర్గా గొ కరణ్ మహారాజ్ ఆధ్వర్యంలో పుండరీపురం కీర్తనలు ఆలపించడం జరిగింది అనంతరం సప్తహకు వచ్చిన భక్తులకు అన్న ప్రసాదములు వితరణ చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం అన్నట్లు అందరు కలిసికట్టుగా సమాజాన్ని ఏకధాటిపై కలిసికట్టుగా నిర్వహించాలని ప్రతి ఒక్కరూ మంచి చెడు పై విజయం సాధించాలంటే నీతి నిజాయితీగా ఉండాలని ప్రతి ఒక్కరికి ఆ దేవుడు చల్లగా ఉండాలని అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మూడు లోకాలకు అధిపతి అయిన మహాదేవునికి సకల ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.

# ఎల్లుపేట్ లో హోరా హోరీగా కుస్తీ పోటీలు



టేక్మాల్ (ప్రజాజ్యోతి) మార్చి 20 : మండల పరిధిలోని ఎల్లుపేట్ లో నల్ల పోచమ్మ , దుర్గమ్మ జాతర ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గ్రామ సర్పంచ్ ఎల్లారెడ్డి గారి మాధవి నర్సింహా రెడ్డి , ఉప సర్పంచ్, కుమ్మరి లక్ష్మయ్య , ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. కొబ్బరికాయ కుస్తీతో ప్రారంభమై చివరగా 5 తులాల వెండి కడెం కుస్తీ పోటీ వరకు హోరా హోరీగా కుస్తీ పోటీలు జరిగాయి. ఈ కుస్తీ పోటీలకు మహారాష్ట్ర, కర్ణాటక ,నాందేడ్, నిజామాబాద్ ,జహీరాబాద్, మెదక్ తో పాటు వివిధ ప్రాంతాలనుంచిమల్లయోధులుపెద్దఎత్తునహాజరయ్యారు.కామారెడ్డి జిల్లా అంతపురం గ్రామానికి చెందిన గంగాధర్ పైల్వాన్ కుస్తీ పోటీలో గెలుపొందాడు.అనంతరం విజేతగా నిలిచిన గంగాధర్ కు సర్పంచ్ ఎల్లారెడ్డి గారి మాధవి నర్సింహా రెడ్డి , ఉప సర్పంచ్, కుమ్మరి లక్ష్మయ్య లు పూలమాల వేసి ఐదు తులాల వెండి కడెం బహూకరించాడు. అనంతరం నల్ల పోచమ్మ , దుర్గమ్మ దేవతల దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోరంచ సాయిలు,ఎంపీటీసీ సురేందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి,సంజీవ్ రెడ్డి,వార్డు మెంబర్లు ,గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.